


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 23, డిసెంబర్ 2024 8 పేజీలు

# అక్రమ ఇసుక దందాకు అడ్డు కట్ట వేసేది ఎవరు.?







- అధికారులు, రాజకీయ కను సైగల్లోనేనా.. !?
- అధికారులకు వాటాలు.. ప్రముఖులకు లాభాలు!
- జేసీబితో లోడు ఎక్కిస్తున్న వైనం
- అక్రమ ఇసుక తరలిస్తున్న లారీని అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు
- అక్రమ ఇసుక లారీని అదుపులోకి తీసుకుంటారో..లేక వదిలేస్తారో వేచిచూడాలి

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలంలోని అధికారుల అండదండలతో చాతకొండలో మరొకమారు అక్రమ ఇసుక దందా కి తెర లేపారు. గత కొన్ని రోజులుగా స్థానిక ఇసుక దందా దారుడితో చేతులు కలిపిన ప్రముఖ వ్యక్తి అధికారుల అండదండలతో ఇసుక దందాలకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఇటీవల రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నట్లుగా సమాచారం ఉన్నది. అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ ని అడ్డుకున్న కొద్దిసమయంలోనే సమాజంలో ఉన్న ప్రముఖులు ఫారెస్ట్ అధికారులను బెదరింపులకు పాలపడటమే కాకుండా కొంతమంది అధికారులు చూసి చూడనట్లుగా వదిలేశాల లారీ ని అడ్డుకున్న అధికారులతో మాట్లాడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

2వ పేజీలో...



## ముక్కోటి ఉత్సవాలకు రండి...

జిల్లా కలెక్టర్‌కు ఈవో ఆహ్వానం ...

2లో






## సమస్యలపై స్పందించే
# సిపిఐకె ప్రజా మద్దతు



- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కూనంనేని సమక్షంలో పాతకొత్తగూడెంకు చెందిన 60 కుటుంబాలు సిపిఐలో చేరిక

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి అనునిత్యం శ్రమిస్తున్న సిపిఐకి రోజు రోజుకి ప్రజాదరణ పెరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పాతకొత్తగూడెం ఏరియా 2, 3, 4వార్డులకు చెందిన 60 కుటుంబాల వారు విద్యానగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు.

2వ పేజీలో...



# అక్రమ ఇసుక దందాకు అడ్డు కట్ట వేసేది ఎవరు ??

మొదటి పేజీ తరువాయి



గత కొన్ని రోజులుగా కొంతమంది అధికారుల అండదండలతో చాతకొండ గ్రామ పంచాయతీలో ఇసుక దందాకి పాల్పడిన వారిలో ముఖ్యంగా నాగ జాతి మహారాజు, శ్రీరాముడి తమ్ముడు, ప్రముఖ విలేఖరి హస్తం ఉన్నట్లు సమాచారం. రాత్రి సమయంలో లారీలు అతి వేగంగా నడవడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్న పరిస్థితులు ఉన్నాయని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. ఇసుక లారీలను అడ్డుకున్న వారిని లారీ కింద తొక్కిస్తామని ఇసుక దందా దారులు బెదిరింపులకు గురి చేసిన ఘటనలు అనేకం ఉన్నప్పటికీ అక్రమ ఇసుక దందాని నిలువరించడంలో సంబంధిత అధికారులు విఫలమైందని తెలుస్తుంది. చాతకొండలో ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్న అక్రమ ఇసుక లారీని అదుపులోకి తీసుకుంటారో లేక వదిలేస్తారో వేచిచూద్దాం.ద

# ముక్కోటి ఉత్సవాలకు రండి...



భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)- జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆలయ ఈవోను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.

# సమస్యలపై స్పందించే సిపిఐకే ప్రజా మద్దతు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, బస్తీలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎర్ర జెండావైపు ఆకర్షితులవుతున్నారని, దీన్ని చిరస్థాయిగా నిలుపుకుంటామన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు ప్రజా క్షేత్రంలో పని చేయాలని, ప్రజల్లో మమేకమైతేనే పార్టీకి మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. భవాని, నాగేంద్ర, మందా గణేష్, నరేష్ తదితరుల నేతృత్వంలో 60కుటుంబాలవారు సిపిఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, కొండా స్వామి, యాంద్ర మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మండల కేంద్రంలోని కోయగూడెంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన భూక్యా వెంకటేష్ ను ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో నాయకులు భూక్యా సర్దార్, బానోత్ రవి, నర్సింగ్ సుదీప్‌లు ఉన్నారు.

# చంద్రుగొండ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ









నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన సన్మానం

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన అశ్వరావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శి, మండల అధ్యక్షుడికి ఘన సన్మానం నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని అయ్యన్నపాలెం లక్ష్మా గార్డెన్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా ఇందిరాగాంధీ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి సభ వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా ఎంపికైన అసెంబ్లీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గుంపుల రవితేజ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి వీర్రాజు, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గెలుపోటములతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ అభిమానంతో ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులందరికీ కూడా ప్రత్యేకంగా అభినందించారు. పార్టీలో గెలుపోవటములు సహజమని కానీ గెలుపొందిన వారందరూ కూడా పార్టీలో ఉన్న ప్రతి ఒక్క యూత్ నాయకులను, కార్యకర్తలను, కలుపుకుపోయి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. యూత్ ఎన్నికల్లో కష్టపడ్డ విధంగానే రాబోయే స్థానిక సంస్థల్లో కూడా యూత్ కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామ పంచాయతీల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘాలైన సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఐఎన్టీయూసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అనుబంధ సంఘాలు పట్టుకొమ్మలన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సైనికులు తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికీ చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయం సమితి మాజీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, గుంపెన సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, జిల్లా మాజీ కో ఆప్షన్ ఎస్టి రసూల్, సీనియర్ నాయకులు గాదె శివప్రసాద్, నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షుడు జంపుల రాహుల్, డి చలపతిరావు,అంతటి రామకృష్ణ, నన్నక సంపత్, మధు, చాపల మడుగు రాములు, బడుగు శంకర్, రెడ్డి పోగు సురేష్, రవి, కుక్కు ముడి చిన్న లక్ష్మణ్, రణ్యా, మెకానిక్ చారి, కోటి, వెంకటేశ్వర్లు, మనోహర్, నిమ్మగడ్డ శ్రీను, చిన్నబ్బాయి, పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగులు వీరే









ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)- సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియాలో పనిచేస్తూ విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ఆదివారం నాడు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియా అధికారులకు, ఉద్యోగులకు మరియు యూనియన్ ప్రతినిధులకు సింగరేణి దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ఇల్లందు ఏరియా నుండి కోయగూడెం మరియు జెకె ఓసి లో విధుల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనపరచిన అధికారులు, ఉద్యోగులుగా జి.యం. ఆఫీసు నుంచి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, జెకె ఓపెన్ కాస్ట్ నుంచి డిప్యూటీ మేనేజర్ వి.కిషన్, జి. సత్యరాజు, ఫిట్టర్, కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి కనకరాజు, జనరల్ మాజ్దూర్ ఎంపికైనట్లు గా జియం ప్రకటించారు. అలాగే ఉత్తమ గృహాలంకరణ విజేతలు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, కరుణ శంకర్, సల్మాన్ విజయ రాజ్, శ్రీనివాసరెడ్డి అలాగే వెల్ బేబీ షో విజేతలు బేబీ కింగ్ యల్. అమన్ సాయి యల్.మధు బేబీ క్వీన్ యాన్ సామాన్య యాన్. సురేష్, ప్రిన్స్-1 డి.సుశాంక్ డి. మంగిలాల్ ప్రిన్స్-2 కే.శ్రీయన్ష్ తండ్రి కే.భరత్, ప్రిన్సెస్-1 పి.నందిశ ఆర్య పి. కిషోర్ కుమార్, , ప్రిన్సెస్-2 కే.మాన్విత కే.నరేష్ వీరిని సింగరేణి దినోత్సవం రోజు సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని కెఒసి ప్రాజెక్ట్ అధికారి, గోవిందా రావు, జెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి ఎ.కృష్ణమోహన్ మరియు గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు అభినందించారు.

# శాస్త్రాలన్నింటికి చక్రవర్తి గణిత శాస్త్రం

## మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)- భారత దేశ ప్రముఖ గణిత పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ పుట్టిన రోజు డిసెంబర్ 22 సందర్భంగా కొత్త గూడెం మున్సిపాలిటీ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ , శ్రీనివాస్ రామానుజన్ గణిత శాస్త్రం లో చేసిన సేవలను వివరించారు . మనిషి జీవితంలో ప్రతి అంశం గణితం తో ముడిపడి ఉంది అని అన్నారు. గణితం లో రాణిస్తే మీడియా అన్ని రంగాల్లో రాణించిడం సులువని , విద్యార్థులు గణితం పై పట్టు సాధించాలన్నారు. విద్యార్థులు గణిత శాస్త్రం ఔన్నత్యాన్ని తెలియజేస్తూ చేసిన ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమం లో ప్రధాన ధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా ఉపాధ్యాయులు నుసరత్, నీలా, ప్రసన్న, సరస్వతి, విజయ లక్ష్మీ, అనితా, ఖాజా, సల్మా, లతీఫా పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఆదివారం జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని గణిత పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షేక్ బురాన్, అధ్యాపకులు, విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామానుజన్ జీవిత చరిత్ర, గొప్పతనాన్ని విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్పీలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

### సి ఎస్ పి డి ఈ కిస్టొఫ ర్ ను సన్మానించిన ఐఎన్టియుసి నాయకులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా సి ఎస్ పి లో ఐఎన్టియుసి నాయకులు సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ కిస్టొఫర్ ను ఐఎన్ టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎండి కాజా గౌస్ మొయినుద్దీన్ టిపిసిసి మెంబర్, కేకేసి వైస్ చైర్మన్, ఎండి మహబూబ్,ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ పి కార్మికులు పాల్గొన్నారు.

# సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు

### అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందులో నిర్వహించిన కొత్తగూడెం జిల్లా మహాసభలను జయప్రదం చేసిన ప్రజలు, మేధావులు వ్యాపార వాణిజ్య సంస్థలు డాక్టర్లు లాయర్లు విద్యా సంస్థల అధినేతలు ఉపాధ్యాయ ఉద్యోగ,సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులు, రైతు వ్యవసాయ కూలీలు అన్నివర్గాల ప్రజలకు సీపీఎం పార్టీ కొత్తగూడెం జిల్లా,ఇల్లందు మండల కమిటీ ల తరుపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, ఇల్లందు మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఇల్లందు మండల కమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు,సుల్తానా, సంధ్య, ఖాదర్, వెంకటేశ్వర్లు, సర్వన్, వాసం రాము, మరియా, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగ ప్రవీణ్, వెంకన్నలు ఎన్నిక



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** టియుసిఐ అనుబంధ సంఘమైన ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు అధ్యక్ష కార్యదర్శులుగా ఊయల ప్రవీణ్, పాయం వెంకన్నలను ఎన్నుకున్నారు. ఇల్లందు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ 2వ రాష్ట్ర మహాసభ హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈమహాసభలో16 మందితో ఏకగ్రీవంగా నూతన కమిటీని ప్రకటించగా 5 గురి సభ్యులను కోఆప్షన్ గా మహాసభ అనుమతి పొందిందని టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకార్యదర్శి షేక్ యాకుబ్ షావలి తెలిపారు. ఊయల ప్రవీణ్ను అధ్యక్షులుగా ఎన్నుకోగా పాయం వెంకన్నను రెండవసారి మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేశారని యాకూబ్ షావలి అన్నారు.వెంకన్న మీద మరింతగా బాధ్యత పెరిగింది అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ఆటో, లారీ జిబ్ టాక్సీ కార్ మ్యాజిక్ తదితర వాహన డ్రైవర్ల సమస్యలపట్ల ఐక్యంచేసి రాజీలేని పోరాటాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ మహాసభలో సిద్ధూ చంద్రశేఖర్ రమేష్ మదార్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కారించండి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలో గత పది రోజుల నుండి విధుల భహిష్కరించి న్యాయమైన సమస్య లపై ధర్న చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు సమస్య లు పరిష్కారం చెయ్యలని తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాడ్య నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత పన్నెండు సంవత్సరాలనుంచి చాలి చాలాని వేతనాలతో పనిచేస్తున్నారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తీవ్రమైన శ్రమ దోపిడీకి గురౌతున్నారన్నారు. మానసిక వత్తడికి గురి అవుతూ చాలి చాలాని వేతనాలతో కుటుంబం పోషణ భారంగా మారి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురై ఆర్థికంగా అప్పులపాలై జీవితంలో ఎన్నో కోల్పోవడం జరిగిందని, ఎప్పటికైనా ఉద్యోగం రెగ్యులర్ అవుతుందేమో అని ఆశతో జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యోగులపై కనికరం లేకుండా శ్రమదోపిడి చేస్తుందని ఇంకా చాలా మంది ఉద్యోగులు మానసికముగా కృంగిపోయి హృదయ సంబంధిత వ్యాదుతో మరణించడం జరిగిందని, ప్రతిరోజు పాఠశాల సందర్శణ చేసే సమయంలో యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని,వారి కుటుంబాలకు కనీసం పలకరించే నాధుడే లేదు అని ప్రభుత్వం నుండి చిల్లిగవ్వకూడా అందడం లేదు అని వాపోయారు, చనిపోయిన కుటుంబాల లో అర్హత కలిగిన కుటుంబ సభ్యులకు జాబ్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అని సుప్రీం కోర్టు తీర్పు ఉన్న వాటిని అమలు చెయలని, విద్యాశాఖ లో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనంచేసి వారిని రెగ్యులర్ చెయ్యాలని,సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయ ప్రాయసాలతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు జిల్లా లో, ఇతర జిల్లాల్లో ఖాళీగా ఉన్న చోట బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వ నియామకాల్లో వెటేజ్ ఇవ్వాలని ,ప్రతిఒక్క ఉద్యోగికి హెల్త్ కార్డులు మాంజూరు చెయ్యాలని ఆయన కోరారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా వెంకటస్వామి, పివి రావు వర్ధంతి సభలు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాచలం పట్టణం ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ఆధ్వర్యంలో కాక వెంకటస్వామి, మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు వర్ధంతి సభలను ఒకే వేదిక గా ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన వర్ధంతి సభల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు ఆధ్వర్యంలో స్థానిక ఏఎంసీ కాలనీలో గల వృద్ధులకు, పిల్లలకు, అనాధలకు పాలు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, జయరాజు, మంజువాని, జయమ్మ, రాజు, బర్ల రామకృష్ణ, దాసరి ఏసు, రుతమ్మ, నాగమణి, సుబ్బలక్ష్మి, నాలారపు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులకు క్రిస్మస్ కానుక అందజేసిన బర్ల నాగమణి



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) -** బూర్గంపాడు మండల ప్రింట్ మీడియా కుటుంబ సభ్యులకు పినపాక బి- బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి క్రిస్మస్ పండగ సందర్భంగా కానుకను అందజేశారు. ఆదివారం మండల కేంద్రంలో 20 మంది విలేకరులకు సుమారు రూ 25 వేల విలువచేసే నూతన వస్త్రాలుతో పాటు గిఫ్ట్ ను అందించారు. క్రిస్ట మస్, నూతన సంవత్సర పండగ సందర్భంగా సెమి క్రిస్టమస్ వేడుకల భాగంగా 150 మందికి చీరలు పంపిణీ చేస్తూ అందరి ఆదరణ పొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి విషయంలో ఆమె చేసిన సేవలు మండల కాంగ్రెస్ నాయకులే కాకుండా జిల్లా కాంగ్రెస్ నాయకులు కూడ అభినందించేవారన్నారు. ఒకపక్క పార్టీలో కీలకంగా పనిచేస్తూ మరొక పలు సందర్భాలలో నిరుపేదలకు అండగా ఉంటూ సేవలు చేయటం ఆనందదాయక మన్నారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా నుండి పలువురు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుగుణ, ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు, గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు, జి, ప్రవీణ్ , వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాసచారి, రాము, రమేష్, గాంధీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పి వి రావు, వెంకటస్వామి వర్ధంతి

### నివాళులర్పించిన గిడ్ల పరంజ్యోతిరావు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పి వి రావు వర్ధంతి, ప్రముఖ దళిత నేత మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక )ల వర్ధంతిని మండలంలోని అంబేద్కర్ నగర్ లో మాల మహానాడు, ఎస్సి ఎస్టీ బి సి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కొత్తగూడెం మాజీ జడ్పీటీసీ గిడ్ల పరంజ్యోతిరావు హాజరై మాట్లాడారు. మాజీ మంత్రి వెంకటస్వామి అణగారిన వర్గాల ప్రతినిధి, అట్టడుగు పేదల పెన్నిధి కార్మికులకు పెన్షన్ కల్పించి జాతీయ స్థాయిలో పదవులకు వన్నె తెచ్చారన్నారు. అదేవిధంగా వెంకటస్వామి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచారం శాఖ డైరెక్టర్ ఉన్నా పివి రావు ఎస్సి వర్గీకరణ కు వ్యతిరేకం గా దళితుల ఐక్యత కోసం రాజ్యాంగం హక్కుల కోసం ఉద్యోగం, "ప్రాణ త్యాగం చేసి న" మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సి,ఎస్టీ,బిసి సంఘాల జిల్లా ప్రముఖ నాయకులు సీకురుమల్లి శ్రీనివాస్, బొంతు బాబురావు, సి హెచ్ సతీష్,బి బుచ్చ,పల్లి ప్రణయ్, గుజ్జా సాయిచంద్, పాము శ్రీనివాస్, గిడ్ల అమృతరావు, కంచు శ్రీనివాస్,పడమటి గోపి, జి భువన్ తేజ్, జి సూర్యానారాయణ, బి రాజు నియోజకవర్గం మహిళా మండలి ప్రముఖ నాయకురాళ్ళ పి సౌభాగ్యవతి, బి ప్రియంక,జి మ్యోనిక, కె పద్మ, పి ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

# హరి హర క్షేత్రంలో అయ్యప్పలకు నిత్య అన్నదానం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలోనే పేరుగాంచిన ఇల్లందు పట్టణంలోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వాములకు దాతల సహాయ సహకారాలతో నిత్యం అన్నదానం చేస్తున్నారు. ఖమ్మంలో నివసిస్తున్న దాస్యం రవీంద్రబాబు లక్ష్మీ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఇల్లందు హరిహర క్షేత్రానికి వచ్చి అయ్యప్ప స్వాములకు అన్నదాన నిమిత్తం రూ 12,116 లను వితరణ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాస్యం ప్రవీణ్ కుమార్ గురు స్వామి హరి హర క్షేత్ర ఆలయ మాజీ చైర్మన్ కొ వ్వు రా పూ రి భాస్కర్ , దాస్యం రేవంత్, దాస్యం రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 23, డిసెంబర్ 2024

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల 50వ వసంతాల వేడుకలు





### హాజరైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ జూనియర్ కళాశాల 50వ వసంతాల వేడుకలు మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి పంచాయితీ లో ఉన్న జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.శంకర్ గా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో స్వర్ణోత్సవములకు హాజరు కావడం కళాశాల పూర్వ విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేసారు. కళాశాలకు అవసరమైన ప్రహరీ గోడ, అదన తరగతి గదుల నిర్మాణం తన వంతుగా కృషి చేసి అతి త్వరలోనే పూర్వ వైభవం తీసుకొస్తానని హామిన్సిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి సి.హెచ్ వెంకటేశ్వరరావు, పూర్వపు ప్రిన్సిపాల్ విజయ పూర్ణిమ,రామచందర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు ఎంతో ఆత్మీయ కలయికతో తమ గురువులకు ఘనంగా సన్మానం చేసి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగసీతారాములు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగరాపు శ్రీనివాసరావు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, రంగారావు, భూక్యా విజయ్, హరి, సత్యనారయణ, వైఎస్ గిరి, ఎస్ ఏ రెహమాన్, జకరయ్య, సత్యనారాయణ, కరీం, ఎస్ కే లాల్ పాషా, ఆదినారాయణ, స్వవట్ వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెజీనా స్కూల్ వార్షికోత్సవం.







### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** స్థల మహిమో..వ్యవస్థాపకుల సంకల్ప బలమో కాని కొన్ని పాఠశాలలు సరస్వతి నిలయాలుగా వెలుగొందుతాయి. ఆయా పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఇంతింతై వటుడింతై అన్నట్లు వెలుగొంది ప్రజ్ఞలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారు. అది ఎంత ఎత్తు అంటే వారు చదువుకున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చే అంతలా .. హపుత్రోత్సాహం తండ్రికి అన్నట్లు ఆర్ సిసి విద్యాసంస్థల లక్ష్యం మట్టిలో మాణిక్యాలను వెలికితీయటమే కదా....అలాంటి ఉన్నతమైనదే రజీనా కార్మెలి కాన్వెంట్ స్కూల్ వంటి పాఠశాల శనివారం వార్షికోత్స వం జరుపుకుంటుందని హెుడ్ మినిస్టర్స్ సిబిల్ అన్నారు. ఈ సందర్భంగా హెడ్ మినిస్ట్రీస్ సిబిల్ మాట్లాడుతూ హెుమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పర్యావ రణం, వాతావరణంతోపాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయని ఆన్నారు. విద్యార్థులు ప్రకృతిని ఆరాధిస్తూ... తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చేలా జీవనం సాగిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హప్రకృతిని కాపాడుకోవడం కోసం చేసిన నాటక రూపంలో నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు స్వయంగా స్కూల్ సాధించిన విద్యా ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల అర్ధ శతాబ్ది వేడుకలు..

### చిన్ననాటి జ్ఞాపకాలతో పరవశించిన స్నేహితులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1973 –74 సంవత్సరంలో పదో తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం వారు విద్యాబుద్ధులు నేర్చుకున్న ఆ పాఠశాలలోనే అర్ధ శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50 ఏళ్ల తర్వాత మిత్రులందరికీ ఒకే వేదికపై కలిసి విద్యా బోధన చేసిన గురువులను పూలమాలలతో ఘనంగా సత్కరించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. 50 సంవత్సరాల క్రితం ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించిన ఆనాటి పదవ తరగతి విద్యార్థులు నేడు దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో ఉన్నత స్థాయిలలో ఉండి కూడా నేడు పాఠశాలకు విచ్చేసి ఒకరికొకరు ఆలింగం చేసుకొని భావద్వాగానికి లోనయ్యారు. ఈ క్రమంలోనే పూర్వ విద్యార్థి రావెల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ నాటి కాలంలో విద్యార్థులు గురువులను గురు బ్రహ్మ గురు విష్ణువు, గురుద్దేవా మెహెశ్వరాహ అనే నినాదంతో గురువులను గౌరవించే వారిని నేటి విద్యార్థులు దానికి భిన్నంగా గురువులను గౌరవించే విషయంలో నాటికి నేటికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఉన్నతమైన స్థాయిలలో వారి జీవితాలను గడిపి విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలను నేటి కార్యక్రమంలో పాల్గొని అప్పటి చిలిపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందదాయకంగా గడిపామన్నారు. అనంతరం నాటి పాత ఆటలైనటువంటి గోళీకాయలు, గూటిబిళ్ళ, అచ్చనగిల్లలు,రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ లాంటి పలు ఆటోలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి అధ్యాపకులు ఎం వసంతరావు, డి ప్రసాదరావు, లక్ష్మీనారాయణ, అంజయ్య, ముక్తేశ్వరరావు, రామబ్రహ్మం, శిష్యులు పసుమర్తి మల్లికార్జునరావు, పసుమర్తి వీర రాఘవులు(పెద్దబాబు ) స్వర్ణకుమారి, లక్ష్మీ, సులోచన,శివాజీ,ఎలికే నాగేశ్వరరావు, చక్రపు సూర్యనారాయణ, సత్యనారాయణ, చక్రధర్ రావు, కకిరాల వెంకటేశ్వరరావు సరోజ దంపతులు, ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**పినపాక,సూర్య(మేజర్ న్యూస్)–** నేడు పినపాక మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం కోరారు. ఆదివారం ఆయన ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టి కార్యాలయంలో మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు పినపాక మండలం పొట్లపల్లిలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించనున్నారని ,ఈ పర్యటనలో భాగంగా వాలీ బాల్ పోటీలు ప్రారంభిస్తారని తెలిపారు. కావున మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సింగరేణి జిఎం కృష్ణయ్యను సన్మానించిన జెకె బ్లాక్ డైమండ్ స్టేడియం వాకర్స్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు సింగరేణి జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్యను జెకే బ్లాక్ డైమండ్ స్టేడియం వాకర్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దంతాల ఆనంద్ దేవులపల్లి విశ్వనాథం ఆధ్వర్యంలో ఆదివారం వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి ఎం కృష్ణయ్యకు జెకె బ్లాక్ డైమండ్ స్టేడియం సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీలు మాట్లాడుతూ వాష్ రూమ్ నిర్మాణ దశలో ఆగిపోయిందని, నూతన పరికరాలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, స్టేడియం గ్రౌండ్లు పది రోజులకు ఒకసారి అయినా పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, దుమ్ము లేవకుండా వాకర్స్ ట్రాక్ లో నీరుతో పటిష్ట పరచాలని, వాకర్స్ నడవకుండా కోతులు అడ్డుపడుతున్నాయని కోతుల బెడదని తప్పించి సహకరించాలని వారికివివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ మేనేజర్ బొల్లం వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, అప్పలరాజు,దాస్యం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జారేకు కృతజ్ఞతలు..

### సోయం రాములు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** దమ్మపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవకాశం ఇచ్చి రైతులకు సేవ చేసే దిశలో అవకాశం కల్పించిన అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మార్కెట్ కమిటీ నాలుగో డైరెక్టర్ సోయం రాములు అన్నారు. మండల పరిధిలోని రాచరుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ సర్పంచ్ సోయం రాములు ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో భాగంగా హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వెళు తుందన్నారు. ఈ క్రమంలోనే రైతులకు రూ 2లక్షలు రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ దిశలోనే గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొనసాగుతుందని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతుందని, ఇప్పటికే ఇళ్లకు ఉచిత కరెంటును అందిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నిటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజల అభిమానాన్ని చోరుగుంటామని ఆయన ఆశ భావ వ్యక్తం చేశారు.

# పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి

### ఎలక్టోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్డ్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి. స్పెషల్ సమ్మరీ రివిజన్ 20 – 25, పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయదేవి కి పూల మొక్క ఇచ్చి కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆమెకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ ఐడి కార్డుల జారీ, పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు తదితర అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను వెంటనే పరిష్కరించాలని, దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్ కి పంపాలన్నారు. నాణ్యమైన ఓటరు ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు. ఓటర్ అవగాహన పై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యాసంస్థలలో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో , దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎలక్షన్ సూపరిడెంట్ రంగ ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గము నుంచి బర్తరఫ్ చేయాలి.. యర్రా .బాబు



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్ )

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఐ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి యర్రబాబు డైమండ్ చేసారు. పేద ప్రజల ఆశ జ్యోతి దళితులు గిరిజనులు మైనార్టీలు బలహీన వర్గాల ఆరాధ్య దైవం అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను భారత పార్లమెంట్ సాక్షిగా దేవుణ్ణి కొలిస్తే మోక్షం వస్తుంది కానీ అంబేత్కర్ నీ తలుసుకుంటే ఎమోస్తాది అంటూ ఎంగేంగా మాట్లాడుతూ అవమానించిన భారత హెూం మంత్రి అమిత్ షాను ప్రజలు ఏమాత్రం సహించరని మంత్రివర్గము నుంచి వెంటనే తొలగించి ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని యర్రా. బాబు డిమాండ్ చేసారు. 150 కోట్ల సకల జనులలో వున్న అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవంమని,ప్రపంచ దేశాల్లో నే మేధావిగా గుర్తింపు పొందిన వ్యక్తి అటువంటి వ్యక్తిని బిజెపి ప్రభుత్వం అమిత్ షా నియంతలా వ్యవహరిస్తూ భారత రాజ్యాం గాన్ని మార్చాలని మనుధర్మాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అమిత్ షా మాటలు వెనుక మతం మతోన్మాద కుట్ర దాగుందని ఆరోపించారు. అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి లేదా మంత్రివర్గము నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తండు సోమయ్య ఏఐటియుసి నాయకులు గొడ్డు గొర్ల శ్రీను ఎస్.కె రజాక్ బన్నె నాగేశ్వరరావు ఏగినాటి శ్రీను మిట్టపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఘన నివాళి

**– స్వామి గురునాథం అంత్యక్రియల్లో పాల్గొన్న రామ సహాయం**



ఖమ్మం (సూర్య బ్యూరో):

నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. ద్వారకా నగర్ లోని వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. స్వామి రమేష్ ను పరామర్శించి.. వివరాలు తెలుసుకున్నారు. స్వామి గురునాథం సతీమణి ఏసు లక్ష్మి, కుమారులు స్వామి అచ్యుతరావు, వెంకట్రావ్, రవికుమార్ లను ఓదార్చారు. దశాబ్దాల కాలం నుంచి వీరి కుటుంబంతో స్నేహం ఉందని, మంచి వ్యక్తిని కోల్పోయామని ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మలతో కలిసి ఎంపీ పరామర్శరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. స్వామి రమేష్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, షేక్ ఖాజామీయా, పాల్గొన్నారు.

## "క్రిస్టమస్" సందర్భంగా వైరా లయన్స్ క్లబ్బు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ




వైరాసూర్యమేజర్ న్యూస్:ః

వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా డిస్టిక్ జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ ఉంద్రు వరలక్ష్మి ఆర్థిక సాయంతో సుమారు 50 మంది వృద్ధులకు నిత్యావసర సరుకులను అందించారు . క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలోనే లాగానే ఈ సంవత్సరం కూడా క్రిస్టమస్ పండుగను ప్రజలు అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలి అని తెలిపారు క్రైస్తవులకు ముఖ్యమైన పండగ క్రిస్టమస్ అని ఏసుక్రీస్తు పుట్టిన రోజు ను క్రైస్తవులు పండుగ చేసుకుంటారని ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైందని యేసు జన్మించి ఇప్పటికీ రెండువేల సంవత్సరాల దాటిపోయిన ఆయనను కరుణారస మూర్తిగా దయా మూర్తిగా భావించి నిత్యం భక్తజనులు ప్రార్థన చేస్తారని తెలిపారు క్రిస్టమస్ పండగ ను ఆనందంగా జరుపుకుంటారని శాంతి సంతోషం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని సాటి మనిషి పై దయా కరుణ జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు ఆయన చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని హితువు పలికారు ఆరు నెలల కాలంలో రెండు క్లబ్బులు కూడా ప్రజాసేవకు అంకితమై పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనంతరం క్రిస్మస్ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి డాక్టర్ కాప మురళీకృష్ణ లయన్స్ క్లబ్బుల సభ్యుల చేతుల మీదుగా నిరుపేదలకు నిత్యం సరుకులు పంపిణీ అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకరరావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్బుల సెక్రటరీలు అబ్బూరి రమేష్ జాల పుల్లారావు కోశాధికారులు మరికంటి రాంగోపాల్ ఉయ్యూరి రామకృష్ణ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు చింతోజు నాగేశ్వరరావు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య గద్దె నీరజ గంగవరపు కిషన్ జాల మహాలక్ష్మి డాక్టర్ రవిచంద్ర ఉంద్రు అజయ్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**– మండల కాంగ్రెస్, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నిరసనలు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కాంగ్రెస్ పార్టీ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అంబేద్కర్ పై రాజ్యాంగంపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రస్తావించడం పట్ల సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడాలని హెూం మంత్రిగా అమిత్ షాను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, వంకాయల పాటి వెంకటేశ్వర్లు, నీలాద్రి చైర్మన్ చీకటి నరసింహారావు, కాకా వెంకటేశ్వర్లు, మాలోతు రాధాకృష్ణ, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోటి కాంతయ్య, వంగా నిరంజన్, గోగినేని రమేష్, ఈడ కమలాకర్, షేక్ బాషా, మామిళ్ళ సత్యనారాయణ, మల్లెల రాజ, గోదా చెన్నారావు, వంగా చెన్నారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠలావు, చిమట విశ్వనాథం, ఎస్ఎఫ్ఐజిల్లా నాయకులు బెజవాడ సాయి శేషు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావుకు 19వ వర్ధంతి ఘనంగా నివాళులు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 22) మండల కేంద్రంలోని మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు 19వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పివి రావు స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు సోమందల రాములు మాల మహానాడు జెండాని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తలారి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆనాడు ఐఏఎస్ గా ఉండి ఎస్సీలను విడదీసి పాలించే ప్రయత్నం చేస్తున్నారని తన జాబుకు రిజైన్ చేసి మాల మహానాడు నామకరణం చేసి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది. ఈ పోరాటంలో తన ప్రాణాలను సైతం అర్పించడం జరిగింది. అలాంటి గొప్ప నాయకుడికి (నేడు ఆదివారం)నివాళులు అర్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఎంతో బాధాకరం అని తన కుటుంబం సైతం వదులుకొని పోరాటాలు చేశారు. కావున వారికి జోహార్లు అర్పిస్తూ ఉన్నానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమనుషులు పొక్కిలీ యుగంధర్ తులసి మొగ్గ శ్రీరాములు సోమందుల నాగరాజు మేదరి(టోనీ)వీర ప్రతాప్ గేటు సింగరేణి గ్రామ శాఖ నాయకులు కందుల సామేలు తడి కమల్ల వెంగయ్య నందనూరి సురేష్ తొగర రమేష్ పప్పుల నిర్మల సోమందుల వెంకటేశ్వర్లు తోగర శ్రీను రాంబాబు చెవుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయునికి సంఘ నివాళి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

ఇటీవల మృతి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు గాదె ఉమామహేశ్వరరావు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘనంగా నివాళి అర్పించింది. ఆదివారం సత్తుపల్లి లోని ఉమామహేశ్వరరావు స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటం వద్ద సంఘ నాయకులు పుష్పాంజలి సమర్పించి సంతాపం తెలియ చేసారు. ఉద్యోగ జీవితాన్ని అంకిత భావంతో,విశ్రాంత జీవితాన్ని సేవా భావంతో గడిపిన నిస్వార్థ వ్యక్తిగా ఉమామహేశ్వరరావు పలువురికి ఆదర్శంగా నిలిచారని సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి,బద్రుద్దీన్ పేర్కొన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సాంబశివరెడ్డి,ఏయస్. ప్రకాశరావు,బొడెపుడి బాబు,వెంకట్రామిరెడ్డి,సత్యనారాయణ,జివి. రమణ,దొడ్డా కృష్ణయ్య,నారాయణ రెడ్డి,మధుసూదన రాజు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నూతన దంపుతులను అశీర్వాదించిన జర్నలిస్టులు



వైరాసూర్యమేజర్ న్యూస్:ః

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో జర్నలిస్ట్ షేక్ సుభాని మేనల్లుడు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు నూతన దంపతులైన మహమ్మద్ రఫీ షేక్ జరీనా ను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో తాండ్ర రమేష్, సూతకాని ప్రేమ్ చంద్, గొల్లమండల విజయ్, పులి కృష్ణార్జునరావు, సూతకాని శ్రీకాంత్ ,పోశం శ్యామ్ తదితరులు ఉన్నారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయకులు సాధు రమేష్ రెడ్డి, పాలెపు వెంకటరమణ , డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండుగ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా డిస్టిక్ జీఎస్టి కోఆరినేటర్ ఉంద్రు శ్యాంబాబు జెర్ ఉంద్రు వరలక్ష్మి గార్ల ఆర్థిక సాయంతో సుమారు 50 మంది వృద్ధులకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది మరియు వైరా కి చెందిన మోదుగు రత్నకుమారి , వి. రాజేశ్వరి అనే ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదమునకు గురి అయిన అజీమ్ కు వైద్య ఖర్చులకు ఆర్థికసహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలోనే లాగానే ఈ సంవత్సరం కూడా క్రిస్టమస్ పండుగను ప్రజలు అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమము లో డీజే ఎస్ లగడపాటి ప్రభాకరరావు మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య డాక్టర్ రవిచంద్ర గంగవరపు కిషన్ జాలా పుల్లారావు వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి రమేష్ వెంకటేశ్వరావు రాంగోపాల్ ఉపేంద్ర నాగేశ్వరావు గద్దె నీరజ ఉంద్రు అజయ్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఇరుముడి మహోత్సవం కార్యక్రమనికీ హాజరైన పోలంపల్లి మాజీ సర్పంచ్ భద్రు నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

పొలంపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భద్రు నాయక్ ఇల్లందు హరిహర అయ్యప్ప దేవాలయంలో పొలంపల్లి తండా గ్రామానికి చెందిన దారావత్ వీరన్న (ఇల్లందు ధ్వని విలేకర్ )ధరవత్ మణికంఠ శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమనికీ హాజరై స్వామి ఆశీస్సులు పొందారు.ఈ ఇరుముడి కార్యక్రమంలో భూక్యా భద్రు నాయక్,మీ సేవ సక్రు నాయక్, వినాయక్,శుక్లల్,రాజ్ కుమార్, మంగీలాల్,దాసు,నవీన్ నాయక్,అశోక్ చారి,వెంకట చారి,సంజు, మనోహర్, హరియా నాయక్ జర్పుల ధోనీ తదితరులు పాల్గొన్నారు.

## గంగాదేవిపాడులో ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం

– శ్రీ చంద్రు నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్ర శిబిరం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో ఆదివారం ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ చంద్రు నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగాదేవి పాడు గ్రామానికి చెందిన బానోతు జగన్ తండ్రి స్వర్గీయ బానోతు సీతారాములు అర్థ వార్షికోత్సవం సందర్భంగా శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలి ఆసుపత్రి వారిచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో కంటి, దంతాల సమస్యలతో వచ్చిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి సుమారు 200 మంది పైగా ఉచిత కంటి పరీక్షలు దంత పరీక్షలు నిర్వహించారు. అన్ని రకాల కంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా, అన్ని రకాల ఆరోగ్య భీమా సదుపాయాలు కలిగిన ఉద్యోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్ చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన నిర్వాహకులను గంగదేవి పాడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి. నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, మానవత్ రాధాకృష్ణ, కుక్కా తిరుపతిరావు, ఓర్సు వెంకన్న, అజ్మీరా రాజేష్, రకావత్ వెంకన్న, కేతవరపు నరసింహారావు, బానోతు శంకర్, ఇస్లావత్ బద్రు, వల్లేపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## 80 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

-చేసిన ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలకు మరియు మున్సిపాలిటీ పరిధిలోని 80 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ లిఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజల సంక్షేమమే పార్టీ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి కార్యక్రమాలతో భూభారతి అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కని విని ఎరగని రీతిలో సిసి రోడ్లు బీటీ రోడ్లు కొన్ని కోట్లలో శాంక్షన్ చేపించి పనులు చేయించడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాలకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లను కూడా పనులు పూర్తిచేయడం జరిగింది వైరా నియోజకవర్గ ప్రజలకు నా వంతుగా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేసుకుంటూ వెళుతున్నానని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అదేవిధంగా రానున్న రోజుల్లో సంక్రాంతి కల్లా అర్హుడైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుంది ఈ ప్రజా పాలనలో ప్రజలే పాలకులుగా వ్యవహరించాలనే సదుద్దేశంతో ఈ ప్రభుత్వం నడుస్తోంది. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని హామీ ఇస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల వడ్డే నారాయణ , కారేపల్లి తెల్లారి చంద్ర ప్రకాష్ , జూలూరు పాడు మంగీలాల్ ,ఎన్మార్ స్వర్ణ నరేందర్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ నాయకులు దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్ , నరవనేని అశోక్ , మట్టూరు వెంకటేశ్వరరావు , పొదిలి హరినాథ్, పనితి శీను, ఇటుకల మురళి,చప్పిడి వెంకటేశ్వర్లు, జవాజి నాగరాజు , మట్టూరి కృష్ణారావు, పాలేటి నరసింహారావు, తేలూరు వీరయ్య, కొప్పురావూరి శబరినాథ్, షేక్ సైదా సూరంపల్లి రామారావు, పెదప్రోలు లక్ష్మయ్య, పాల్గొన్నారు.





## తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



బంజారా భవన్ ఖమ్మం జిల్లా నందు ఆదివారం నిర్వహించిన తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీని జిల్లాలోని అన్ని శాఖల గిరిజన ఉద్యోగుల వే ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి గంగావతి శ్రీనివాస్ నాయక్, ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించడం జరిగింది ఎన్నికను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు అధ్యక్షులుగా బాధావత్ శ్రీను నాయక్,ప్రధాన కార్యదర్శిగా జాటు వీరన్న నాయక్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ హరికిషన్ ను కోశాధికారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని శాఖల్లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న అఘత్యాలను నిర్మూలించాలనీ ,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నోడల్ వ్యవస్థ ద్వారా ఖర్చు చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో భీంజీరావు గ్రీన్ జీ రావు డాక్టర్ హరికిషన్ సెట్ రామ్ నాగేశ్వరరావు రమేష్ శ్రీను మోహన్ వీరు బుజ్జా నాయక్ వీరన్న క్రాంతి కుమార్ సురేష్ తులసి రామ్ గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.



# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

-సంక్రాంతి నుంచి ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

-నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ ద్వారా పనులు

-మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి నిపుణుల కమిటీ ఏర్పాటు

-డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు, స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు

-మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 57వ డివిజన్ రమణగుట్టలో సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థి తులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు.డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలా జికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రెయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంబడి, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య చర్యలు మరింత మెరుగ్గా అమలు కావాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లు బాధ్యత తీసుకొని తమ డివిజన్ లు అందంగా తీర్చిదిద్దాలని, అవసరమైన చోట మొక్కలు ఏర్పాటు చేసి సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. 57వ డివిజన్ లో నూతనంగా అంగన్వాడి కేంద్రం మంజూరు చేస్తామని, ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు, అవసరమైన ప్రజలకు విద్యుత్ మీటర్లు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రారంభమయ్యాయని, నిన్న కల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. చక్కని ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, సమయాన్ని వృధా చేయకుండా నిరంతరం ప్రజల కోసం మంత్రి తుమ్మల పాటు పడతారని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, నేడు 750 మీటర్ల రోడ్డు నిర్మాణం, 330 మీటర్ల డ్రెయిన్ నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసామని, వీటిని వారం రోజులలో ప్రారంభించి మూడు నెలలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ఏవరైనా అక్రమ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు పురపాలక కార్యాలయం లో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 57 వ డివిజన్ అభివృద్ధి కోసం 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ డివిజన్ లో ఉన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారని, మున్సిపల్ శాఖ, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని పలు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**ఖమ్మం సూర్యబ్యూరో**

యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూసేందుకు నగరంలోని పలు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి ఆధ్వర్యంలో గంజాయి సేవించేందుకు అడ్డాలుగా చేసుకున్నట్లు భావిస్తున్న పలు ప్రాంతాలలో నిఘా పెట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం , ఆదివారం లలో అయా ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ పేర్కొన్నారు. ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు. నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించడం, సరఫరా చేయడం లాంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి సేవించే అడ్డాల తో పాటు నగరంలోని రోటరీ నగర్ ట్యాంక్, ఎస్ బి ఐ టి కళాశాల పరిసరాలు, మమత వైద్య కళాశాల పరిసరాలు, శాంతి నగర్ పాఠశాల పరిసరాలు, చర్చి కంపౌండ్ , జహీర్‌పురా పార్క్ పరిసరాలు,ప్రకాష్ నగర్ , ఎన్టీఆర్ సర్కిల్ ,కొత్త బస్టాండ్, గట్టయ్య సెంటర్ ,సరిత క్లినిక్, సారధి నగర్ దిగువ రైల్వే వంతెన, గొల్లగూడెం పరిసరా ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

## కలెక్టరేట్‌లో అధికారికంగా జి. వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా దేశానికి సేవలు అందించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను భర్తరఫ్ చేయాలని కోరుతూ

## -ఖమ్మంలో అఖిలపక్ష పార్టీల నిరసన ప్రదర్శన

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి. పార్లమెంటులో అమిత్ షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని, ఆయన వైఖరి రాజ్యాంగ విరుద్ధ మని , ఆయనను వెంటనే భర్తరఫ్ చేయాలని అఖిలపక్ష నాయ కులు కోరారు. ఆదివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన ఖమ్మం లోని ధర్నా చౌక్ నుండి జిల్లా పరిషత్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం జరిగిన నిరసన సభలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, యం.యల్. మాస్ లైన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, భాగం హేమంత రావు, సి.వై.పుల్లయ్య, ఎస్.డి.హుస్సేన్‌లు మాట్లడ ుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్‌షా హోంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏది పడితే అది రాజ్యాంగ సభలో మాట్లాడటం అమిత్ షా అహంకారానికి నిదర్శ నమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని, అది సమానత్వం, స్వాతంత్ర్యం, సామా జిక మార్పుకు ప్రతీక అని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని, దాని ఆనవాళ్ళు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులు, మైనార్టీలు, ప్రశ్నించే వారిని అణచివేస్తూ హిందూత్వ విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అంబే ద్కర్ పేరు జపం చేసి, అధికారం లోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తు గూడదని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిం చాలన్నారు. రాబోయే కాలంలో దళితులు, బహుజనులు, మైనార్టీలు, ప్రశ్నించేవారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివా సరావు, బండి పద్మ, సిపిఐ నాయకులు దండి సురేష్, శింగు నర్సింహా రావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, ఎం.ఎల్. మాస్‌లైన్ నాయకులు ఆవుల అశోక్, ర%ఖ%న్సీ, ఎం.సుబ్బా రావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మెరుగు సత్యనారాయణ, సిఐటియు నాయకురాలు పిన్నింటి రమ్య, ఖమ్మం 1టౌన్ కార్యదర్శి ఎస్.కె.నాగుల్‌మీరా, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్,ముదిగొండ, ఏన్కూరు, వేంసూర్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

# మహిళలకు రక్షణ కల్పించాలి...

## -ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పెనుబల్లి మండల కమిటీ సమావేశం మాదాసు నాగేశ్వరి అధ్యక్షతన విఎం బంజర్లోని చల మాల సూర్యనారాయణ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ మహిళలకు రక్షణ చట్టాలు చేయాలని, హక్కుల రక్షణ కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ద్వారా అనేక పోరాటాలు చేయడానికి సన్నద్ధం అవుతున్నామని అన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ, వాటి అమల్లో పాలకులు అనుసరిస్తున్న విధానాలు ఇబ్బందికరంగా ఉన్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలను ఎండగట్టాలని, పెనుబల్లి మండలంలో విస్తారంగా గ్రామ కమిటీలు వేస్తామని, జనవరి సంక్రాంతికి మహిళల్లో పోటీ తత్వాన్ని లేపడం కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండల కమిటీలో వేద సమస్యల పైన చర్చించామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు ఎం. లక్ష్మి, విజయ కుమారి, వసుంధర, జి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దధిమదన మహోత్సవం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రముఖ ప్రవచనకర్త ఉపన్యాస రత్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ మాచార్య స్వామి ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఏడవ రోజు కార్యక్రమంలో "దధిమదన" మ హోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణమాచార్య స్వామి మా ట్లాడుతూ ఆనాడు క్షీరసాగర మధనం ఎంత కష్టమో గోపిక ‍లు శ్రీకృష్ణుడి కోసం పెరుగును చిలకడం కూడా అలాగే ఉండేదని ఎందుకంటే కృష్ణ అనుగ్రహంతో పాడి అంత సమృద్ధిగా ఉండి కల్తీ లేనటువంటి పాలు పెరుగు విరివిగా కృష్ణ అనుగ్రహంతో లభించినయని అందుకని వారు పెరుగును తిరగడం కూడా అంత కష్టంగా ఉండేదని ఈ ఝనురుమాస వ్రతం ఎక్కడ జరుగుతుందో అక్కడ పాడిపంటలకు గాని ఆయురారోగ్యాలకు కానీ లోటు ఉండదని ధనుర్మాస వ్రత మహాత్యం ఎలా ఉంటుందంటే వివాహం కానటువంటి వాళ్ళకి వివాహం అయ్యే టట్లు, అతివృష్టి లేకుండా అనావృష్టి లేకుండా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేటట్లుగా ధనుర్మాస వ్రతం జరిగే చోట ఇలాంటి చక్కటి ఫలితాలు కలుగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాల్లో మంజుభాషిని, ఒగ్గు పుష్పావతి నాగేంద్రమ్మ, లక్ష్మి, సావిత్రి ,ప్రేమలత, మాధవి, కాసర్ల సావిత్రి, ఉమామహేశ్వరి శ్రీను స్వామి రామారావు స్వామి మొదలైన వారు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ

## -ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నగరం లోని ఎన్నెస్పి క్యాంపు లో గల షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం(ఏ) (బి)లను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ ఆది వారం ఉదయం తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా వసతి గృహంలోని విద్యార్థినిలతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ డిడి కస్తాల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుక ‍న్నారు. మెనూ సక్రమంగా అందు తుందా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. నూతన మెనూ పాటిం చాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వసతి గృహాల్లో విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని ఉపయోగించుకొని ఉన్నత విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఎస్సీ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిని విజయ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి మనవడిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు ( పెద్ద కూతురి కుమారుడు ) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యా రు. నగరంలోని గొర్రిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్లి.. దయాకర్ రెడ్డి , రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆదివారం స్థానిక ఆరోగ్య హస్పిటల్లో కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, నరేందర్ కుమారుడు కుశల్‌ను పరామర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# అఖిలపక్ష ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

## -అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి,-అఖిలపక్షం డిమాండ్








**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలపై జాతికి క్షమాపణ చెప్పాలని కేంద్ర హోంమంత్రిని కేంద్ర మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అఖిలపక్ష ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేశారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.మొదట అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను మంత్రి పదవి నుండి తప్పించాలని, దేశ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకుల మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని దీని ప్రజలంతా గమనించి తిప్పి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. డా. అంబేద్కర్ ఒక కులానికో మతానికో ప్రాంతానికో భాషాకో ప్రతినిధి కాదని ఆయన ఒక విశ్వ మానవుడని పేర్కొన్నారు.డా. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.దేశంలోని పౌరులందరూ సమాన హక్కులతో ఉండాలని అంబేద్కర్ సంవిధానాన్ని రచిస్తే అది తెలియని కేంద్ర హోం మంత్రి అంబేద్కర్ పట్ల అనుచితంగా కించపరిచే విధంగా మాట్లాడడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసిం హారావు, సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ,మందా సైదులు, పడకంటి మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా వేణు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు అద్దంకి రవి మాజీ సైదిల్లీపురం సర్పంచ్ చిట్టిబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీ సిపిఐ నాయకులు వూట్ల కొండలరావు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అన్నవరపు సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు,.

# అంబేద్కర్ పై పార్లమెంటులో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అవమానకరం

## - హోంమంత్రిగా ఉండే అర్హత లేదు అఖిలపక్షం డిమాండ్,-అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం.

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
దేశంలో చట్టాలు చేసే అత్యంత కీలకమైన పార్లమెంటులో మోడీ ప్రభుత్వం వివాదాస్పద వ్యాఖ్యలకు పూనుకొని రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా హక్కులు కల్పించిన అంబేద్కర్ పేరు చెప్పడాన్ని ఫ్యాషన్ గా చిత్రిస్తూ దానికి బదులు దేవుడి పేరు అన్ని సార్లు తలుచుకొని ఉంటే ఎన్న పుణ్యం వచ్చేదని చెప్పడం పార్లమెంటులో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు యావత్ ప్రపంచాన్ని అవమానపరచడమేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు మద్దాల. ప్రభాకర్ విమర్శించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రైల్వే సెంటర్ లో గల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ పై కావాలనే ఉద్దేశ పూర్వకంగా చేసిన అనుచిత వ్యాఖ్యలు అవమానించేలా ఉన్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పనికిరాదని ఈ రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని



రాజ్యాంగంలోకి చొప్పించి అమలు చేయాలని కుట్రలో భాగంగానే అమిత్ షా నిసిగ్గుగా మాట్లాడాలని విమర్శించారు. మతోన్మాద బిజెపిని త్రిప్పి కొట్టాలని రాజ్యాంగ వ్యవస్థలను సైతం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బందారు నరసింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణరావు, రాజీవ్ గాంధీ,యన్నం పిచ్చిరెడ్డి, దేవరకొండ శ్రీను, బాబురావు, వేమిరెడ్డి రామిరెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య , గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, షేక్ నాగుల్ మీరా, రామాల మోక్షనందం, షేక్ బాజీ, కన్నేపోగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్య బాబాయ్ గుండెపోటుతో మృతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన మారగాని వీరయ్య (బాబాయ్) (75) గుండెపోటు తో ఆదివారం మృతి చెందాడు. మృతుడు గత 40 ఏళ్ల గా వివిధ వ్యాపారాలు నిర్వహిస్తూ...అందరితో కలిసిమెలిసి ఉండేవారు. రాజకీయాలకు అతీతంగా, అధికారులు సైతం ప్రతీ ఒక్కరూ బాబాయ్ గా పిలిచేవారు.వీరయ్య కంటే కూడ తనను బాబాయ్ అని అడ్రస్సు అడిగితేనే తెలుస్తుందంటే ఆశ్చర్యం కలగకమానదు.ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు.మృతుడు స్థానిక కంఠమహేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ గా పని చేశారు.ఇటు కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేపట్టారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలిచారు. ఆయన మృతి వార్త తెలుసుకుని వివిధ పార్టీల నాయకులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కన్నీటి వీడ్కోలు పలికారు.ఈ కార్యకమంలో గౌడ సంఘాల జేఏసీ పై చైర్మన్ అమరగాని వెంకన్న, డిసిఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,గీత కార్మిక సంఘం నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ,మార్కెట్ సెక్యూరిటీ గార్డ్ సంఘం రాష్ట్ర నాయకులు మారగాని వీరబాబు, కాంగ్రెస్ నాయకులు కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యాలయం విద్యార్థులకు జిల్లాస్థాయి బహుమతులు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి గీతాంజలి విద్యాలయం విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు.ఖమ్మం గురు దక్షిణ ఫౌండేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి 2024- 2025 సైన్స్ క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన పదవ తరగతి విద్యార్థిని షేక్ సల్మా ఇన్సియా 9వ తరగతి విద్యార్థి నాగు బండి లక్ష్మి నరసింహ లను ఆదివారం గీతాంజలి విద్యాలయం లో కరస్పాండెంట్ అమిరినేని దయానంద్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా అమిరినేని దయానంద్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో తమ పాఠశాలకు పేరు తీసుకొచ్చిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించే విధంగా తర్ఫీదు ఇస్తామని చెప్పారు. మరిన్ని అంశాల్లో జిల్లా స్థాయి పోటీ లతో పాటు విద్య లో తమ విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచే విధంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు..

# దేవాలయంలో అయ్యప్ప స్వామి భక్తుల ఇరుముడి

## -స్వామియే శరణం అయ్యప్ప అంటూ వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం లో అయ్యప్ప స్వామి భక్తుల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకులు కొడవటిగంటి శివయ్య ఆధ్వర్యంలో 41 రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో దీక్షను పూర్తి చేశారు.ఇరుముడి ని శబరిమల లో అయ్యప్ప సన్నిదానంలో అందించేందుకు ఆదివారం ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. దేవాలయంలో అయ్యప్ప నామస్మరణంలో మారుమోగింది. మాలధారణ భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారణ భక్తులు పాలడుగు పూర్ణచందర్,కె.అఖిలశర్మ, కె.హాసినీ లతో పాటు జిల్లా టీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు కాసాని నాగేశ్వరరావు,వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు.తుమ్మా ఉపేందర్,మల్లేల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



మండలంలోని చొప్ప కట్లపాలెం గ్రామానికి చెందిన మాగి ఫౌండేషన్ నిర్వాహకులు మాగి ముఖేష్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం నగరంలో పేదలకు 20 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యులు చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతుండడంతో వారికి దుప్పట్లు అందించడం ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఒక వైపు చలితో పాటు మరోవైపు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ఎటువంటి అసరాలేని పేదలకు తన వంతు సహాయంగా రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఉత్తమ కార్మికులు వీరే






**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ అధికారులుగా ఆలుగోలు ప్రదీప్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జే.వి.ఆర్ సి.హెచ్.పి, సిహెచ్. దుర్గ ప్రసాద రెడ్డి, డివైస్. ఎస్ఈ (ఎస్.ఎం.ఎం.సి) జే.వి.ఆర్.ఓసి మరియు ఉత్తమ కార్మికులుగా , ఆసిలేటి చెన్నకేశవరావు, ఫోర్ మెన్ ఇంచార్జ్, జే.వి.ఆర్.ఓసి, దొడ్డిపల్లి రమేష్, శాంప్లింగ్ మజ్దూర్ జే.వి.ఆర్ సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. ఉత్తమ అధికారులు, కార్మికులుగా ఎంపిక చేయబడిన వారికి సోమవారం రుద్రంపూర్ లోని ప్రగతి వనంలో సాయంత్రం 07.30గంటలకు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగును.అలాగే ఉత్తమ ఎన్విరాన్మెంట్ హౌస్, వెల్ బేబీ షో, దీపాలంకరణ, ఉమెన్స్ కు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి అలాగే క్వాలిటీ ఎవర్నెస్ వీక్ లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి కూడా బహుమతులను బహుకరించడం జరుగుతుందన్నారు.

# సింగరేణి సంస్థలో పోస్టుల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(మెకానికల్ ఈ1 (గ్రేడ్), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(ఎలెక్ట్రికల్ ఈ1 (గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారముసింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(ఎలెక్ట్రికల్ గ్రేడ్–ఈ1) '21' ఖాళీలకు గాను అర్హులయిన '11' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '7' మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (మెకానికల్ గ్రేడ్–ఈ1) '28' ఖాళీలకు గాను అర్హులయిన '7' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '7' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ,పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్సి కె.శ్రీనివాస రావు, జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు.

# సింగరేణి బొగ్గు రవాణాకు పూర్తి సహకారం

### డిమాండ్ మేరకు రేకులను అందుబాటులో ఉంచేలా చర్యలు

### సింగరేణి సీఎండీ కి దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ హామీ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** రానున్న రోజుల్లో థర్మల్ కేంద్రాల్లో బొగ్గు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు రవాణా సాఫీగా సాగేందుకు ఇకపై రోజుకు కనీసం 40 రేకులను అందుబాటులో ఉంచాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దక్షిణ మధ్య రైల్వే జీఎంఅరుణ్ కుమార్ జైన్ ను కోరారు. దీనిపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సానుకూలంగా స్పందించారు. రైల్ నిలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయడం కోసం రోజుకు 40 రేకుల అవసరం ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ స్పందిస్తూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే ఎన్నో ఏళ్లుగా సమన్వయంతో సేవలు అందిస్తున్నాయని, ఇకపైనా డిమాండ్ మేరకు రేకులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి



### కార్మికులు, అధికారులు, సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవశుభాకాంక్షలు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

# ఇళ్లపై వేలాడుతున్న కరెంటు తీగలకు శాశ్వత పరిష్కారం

### కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేనీ సాంబశివరావు , 16 వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, సూచనల మేరకు ఆదివారం 16వ వార్డు న్యూ గొల్లగూడెం లో సెయింట్ పీటర్ స్కూల్ లైన్ లో ఇళ్లపై నుండి వెళ్తున్న 33 కెవి కరెంట్ లైన్ ను తొలగించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి కౌన్సిలర్ రాజకుమారి కి వార్డు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ధర్మన్న ఇన్స్పెక్టర్ రవి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ 18వ వార్డు కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణ చారి,ఏ డి హేమచంద్రబాబు, లైన్మెన్ గణేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభు దీవెన,ప్రజల సహకారంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** –తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలను మండల అధికారులు,క్రైస్తవ మత పెద్దల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం మండలంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.క్రైస్తవ మత పెద్దలు,సోదరులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషం కలిగించిందన్నారు.ప్రభువు దీవెనలు, ప్రజల సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి అన్ని కుల మతాల ఆచారాలను గౌరవిస్తు,వారికి సంబంధించిన పండగలను జరుపుకోవాలని ప్రోత్సహిస్తుందన్నారు.క్రిస్మస్ వేడుకలను నిర్వహించేందుకు వైరా నియోజకవర్గానికి రెండు లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు.రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్ధనలు చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తహశీల్దార్ స్వాతి బిందు, లేళ్ల వెంకటరెడ్డి,దుద్దుకూరి మధుసూదన్ రావు, మంగీలాల్ నాయక్ లను క్రైస్తవ మత పెద్దలు శాలువాలతో సత్కరించారు. అనంతరం మత పెద్దలు ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కత్తిరించి, మండల ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్రీస్తు సంఘ మత పెద్దలు వేపూరి నతానియల్,కబీర్ దాస్,ఎలీషా,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజలు వారివారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు.**




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు ఈనెల 28, 29 , 30 తేదీలలో నల్గొండ పట్టణంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ పాల్వంచ ప్రాంతీయ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నల్గొండలో జరుగు రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుండి ఉపాధ్యాయులు హాజరై విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తారు. సమావేశాల్లో రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమ్మె ను విరమింప చేయాలని వారికి మినిమం బేసిక్ పే చెల్లించాలని కోరారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.కె యాకూబ్ పాషా, మండల అధ్యక్షుడు ఏ విజయభాస్కర్ మండల కార్యదర్శి ఎం శ్రీనివాసరావు అంబ్రికా జాదవ్ ,జి హరి సింగ్, వెంకన్న ,రాజులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ నాయక్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లావుడియా ప్రసాద్ నాయక్ నూతనంగా ఎన్నుకోవ జరిగినడం జరిగింది. ఆదివారం హైదరాబాద్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లో జరిగిన సేవాలాల్ బంజారా సంఘం పదోవ వార్షికోత్సవ మహాసభలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్ నియమక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ తన మీద ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు ప్రత్యేక రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలియజేసారు. లంబాడి గిరిజన సమస్యలపై పోరాటం చేస్తానని ఏజెన్సీరియా పీస చట్టం1/70 యాక్టు అమలు చేయల గిరిజన ప్రజలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని గిరిజలకు న్యాయం చేస్తానని హామినిచ్చారు. గిరిజన రిజర్వేషన్ 10 శాతానికి పెంచాలని జీవో నెంబర్ 3 ని పునర్దించి కొనసాగించాలి నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ లాల్ బంజారా సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు సునావత్ రాంబాబు నాయక్ ,బోడ శ్రీనివాస్ నాయక్ ధరావత్ నాగరాజు నాయక్ , దేవిలాల్ నాయక్ గణేష్ నాయక్ మంగ నాయక్ చందు నాయక్ గణేష్ నాయక్ ,నందిని , కుమార్ నాయక్ సురేష్ నాయక్ లక్ష్మణ్ నాయక్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీను నాయక్,రమేష్ నాయక్, హరి నాయక్, గణేష్ నాయక్, తావూరియా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా సమగ్ర అభివృద్ధికై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం

**జిల్లా అభివృద్ధి పై ముగ్గురు మంత్రులది వివక్షపూరిత వైఖరి**

**ప్రజా సమస్యలపై మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం**

**విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- జిల్లా సమగ్ర అభివృద్ధికై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కానున్నట్లు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం నూతన జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలియజేశారు.స్థానిక మంచికంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు ఇల్లందు పట్టణంలో రెండ్ రోజుల పాటు జరిగిన జిల్లా మహాసభలో ప్రజా సమస్యలపై ఆమోదించిన తీర్మానాలు వెల్లడించారు.జిల్లా మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలు సమీక్షించుకొని భవిష్యత్తులో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన పోరాటాల రూపకల్పన చేశామని, ఆయన తెలియజేశారు. జిల్లా అభివృద్ధి పట్ల ముగ్గురు మంత్రులు కూడా వివక్షత ప్రదర్శిస్తున్నారని పేరుకే రెండు జిల్లాలు రెండు కళ్ళ లాంటివి అనే మాటలతో మభ్యపెడుతున్నారు తప్ప జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించడంలో నిధులు తీసుకురావడంలో వివక్షత చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేకించి జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ద్వారా మన జిల్లాలో ఉన్న పంటలకు నీరు అందించే విధంగా జిల్లా మంత్రులు ఆలోచించడం లేదని జిల్లాకు అన్యాయం జరుగుతుందని అందుకోసం భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక జిల్లాగా కూడా ఉందని అందుకని జిల్లాలో ఉన్న సింగరేణి కేటీపీఎస్ బి టి పి ఎస్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో రోజురోజుకు ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతుందని పాలకుల విధానాలే దీనికి కారణమని ఆయన విమర్శించారు. జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయని మైలారంలో రాగిగనులు ఫ్యాక్టరీ ఫుడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు,నూతన బొగ్గు బావులు ఏర్పాటు చేస్తే జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉందని వీటి కోసం భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామ వార్డు సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పట్టా ఉన్నవారికే ఇల్లు మంజూరు చేస్తామనే ఆలోచన సరైంది కాదని దీనివలన కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, గత పాలకులు క్రమబద్ధీకరణ పట్టాలు అరకొరగా ఇచ్చి హడావిడి చేశారు తప్ప పూర్తి స్థాయిలో పట్టాల పంపిణీ జరగలేదని దీని వలన ప్రజలు తీవ్ర నష్టపోతున్నారని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు లభించే వరకు పోరాటాల నిర్వహించాలని మహాసభ అభిప్రాయ పడిందని తెలియజేశారు. పోడు సాగుదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన హక్కు పత్రాలు కొద్ది మందికి మాత్రమే వచ్చాయని భూమి మీద సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇచ్చేవరకు భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.జిల్లాలో వైద్యరంగంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని డాక్టర్ పోస్టులు నర్సింగ్ పోస్టులు ల్యాబ్ సౌకర్యాలు కల్పించి ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కొత్త పరిశ్రమలు ఏర్పాటు ద్వారా నూతన ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వాల శ్రీకారం చుట్టాలని తద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలియజేశారు. వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాల చూపు ఈ జిల్లా వైపు మరలచే దానికోసం భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతామని తెలియజేశారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులు సంస్థలు పార్టీలతో కలిసి మతోన్మాద ప్రమాదాన్ని అడ్డుకునేందుకు మతసామరస్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన పాత్రను పోషిస్తామని ఇదే విషయాన్ని మహాసభలు చర్చించినట్లు తెలియజేశారు. ఈ మహాసభలో ముప్పై నాలుగు మందితో జిల్లా కమిటీ మరియు పదకొండు మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం జ్యోతి, లిక్కి బాలరాజు కే బ్రహ్మచారి అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ జిలకర పద్మ భూక్య రమేష్ లు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి కుటుంబ సభ్యులా? లేక బానిసలా?

**ఆవిర్భావ వేడుకల్లో నిరసన తెలియజేస్తాం**

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్సీ కేఎస్ సిఐటియు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి ఆవిర్భావ వేడుకలు సందర్భంగా రేపు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లు పాల్గొంటున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతూ నిర్దిష్టమైన ప్రకటన చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం( ఎస్సీకేఎస్- సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. బ్రహ్మచారి డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే కుటుంబం, ఒకే గమ్యం ,ఒకే లక్ష్యం ఇదే సింగరేణి నినాదం అంటూ ప్రచారం ఊదరగొడుతున్న యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఒకే కుటుంబంలో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఎందుకు ఇవ్వక్షత చూపుతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సింగరేణి అనే కుటుంబంలో కాంట్రాక్టు కార్మికులు కుటుంబ సభ్యులా? లేక బానిసలా అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని సిఐటియు ఎస్సీ కేఎస్ విమర్శించింది. శ్రమచేయించి లాభాలు సాధించటంలో కుటుంబసభ్యులుగా భావిస్తూ, కోల్ఇండియావేతనాలు ,చట్టబద్ధమేనసౌకర్యాలు కల్పించటంలో బానిసలుగా పరిగణిస్తున్నారని విమర్శించారు. రూ 4900 కోట్ల నికర లాభాలను ఆర్జించిన సింగరేణి సంస్థ ఆ లాభాలకు కారణమైన కాంట్రాక్ట్ కార్మికులపై చవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తుందని సిఐటియు విమర్శించింది. మాటలు మాత్రమే కాంట్రాక్ట్ కార్మికులకు అనుకూలంగా ఉంటున్నాయని చేతలన్నీ కాంట్రాక్ట్ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొన్నారు. జీవో నెంబర్ 22 అమలు చేసి కనీస వేతనాలు పెంచాలని లేదంటే కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ క్వార్టర్లను సమస్థకు సంబంధంలేని ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని వినియోగించుకుంటున్నారని సమస్త లాభాల కోసం తమ రక్తాన్ని ధారబోస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం ఖాళీ క్వార్టర్లు కేటాయించడంలో యాజమాన్యం ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఆవిర్భావ దినోత్సవాలు ,ముఖ్యమైన పండుగలు వంటి సందర్భాల్లో పర్మినెంట్ కార్మికులకి స్వీట్ బాక్స్ లు పంపిణీ చేస్తున్న యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు ఎందుకు ఇవ్వట్లేదు మరి కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి సమస్త లో భాగస్వాములుకాదా?అని సిఐటియు ప్రశ్నించింది. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగానే రేపు జరిగే సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో నిరసన తెలియజేయాలని సిఐటియు ,ఎస్సీ కేఎస్ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం చర్చలు చేస్తే అందుకు సానుకూలంగా సిఐటియు వ్యవహరిస్తుందనితెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్సి కేస్ బ్రాంచ్ కార్యదర్శి డి వీరన్న, బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

**-నేడు కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా జయప్రదం చేయండి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



ఏలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి అని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 23 సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు.ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో రుణమాఫీ కోసం రైతు ధర్నా జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ ఖమ్మం జిల్లా లో లక్ష మంది రైతులకు పైగా పూర్తి కాలేదు అని అన్నారు, మూడు విడతలుగా జరిగిన రుణమాఫీ తర్వాత 31 రకాల టెక్నికల్ సమస్యలు తో రుణమాఫీ కాలేదు అని ప్రకటించిన ప్రభుత్వం కేవలం రేషన్ కార్డు లేని రైతు కుటుంబం నిర్ధారణ చేసి వారికి మాత్రమే నాలుగో విడత రుణమాఫీ జాబితాలో పేర్ల విడుదల చేశారు అని ఇతర సమస్యలు పరిష్కారం చేయకుండా రుణమాఫీ పూర్తి చేయడం సాధ్యం కాదని అన్నారు, ఖమ్మం జిల్లా లో ఏలాంటి మినహాయింపు లేకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా లో రైతులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ స భ్యులు బాణాల శ్రీనివాసరావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ స భ్యులు యనమద్ది రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగే శ్వరరావు, శ్రీనివాస్, రాజేంద్ర, రాజేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అమిత్ షా ఖబడ్దార్ అంబేద్కర్ జిందాబాద్

**-కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి**

**-అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుం కర సుధాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు, కాంగ్రెస్ వైరా మండలం అద్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వైరా రింగ్ రోడ్డు సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అద్యక్షతన జరిగిన సభలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని సవరించాలని, మను ధర్మాన్ని అమలు చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందని, రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని, అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో బిజెపి మునిగి పోయిందని విమర్శించారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తూ కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ ప్రజల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవిస్తూ, అలాంటి గొప్ప మహానుభావున్ని అవమానిం చడం, అవహేళన చేయడం బిజెపి కుటిల రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను లౌకిక, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని కోరారు. మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలని, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ విద్వేషాలకు కారకుడైన అమిత్ షా ను వెంటనే భర్త రఫ్ చేసి మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి యలదండి బాబు, కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, సిపిఐ నాయకులు గారపాటి అశోక్, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, తోట నాగేశ్వరరావు, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, పారుపల్లి కృష్ణారావు, గుడిమెట్ల రజిత, బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, అమరనేని కృష్ణ పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

## -అఖిల పక్షాల ఆధ్వర్యంలో నిరసన, ప్రదర్శన

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**




భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అఖిల పక్ష పార్టీలు ఆదివారం మండల కేంద్రంలో నిరసన, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, వామ పక్ష పార్టీల మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, కిలారి సురేష్ లు మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో, ఒక మతానికో, ఒక ప్రాంతానికో, ఒక భాషాకో ప్రతినిధికాదని ఆయన ఒక విశ్వమానవుడని అన్నారు. అంబేద్కర్ .. అంబేద్కర్.. అంబేద్కర్ అనే కంటే ఏ దేవుడిని తలిచిన ఏడు జన్మలకు స్వర్గప్రాప్తి కలుగుతుందని అనే వ్యాఖ్యలు బిజెపి మతోన్మాదానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ అనే పదాన్ని అమిత్ షా చులకన మాట్లాడడం సబబు కాదని అన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను అమిత్ షా ను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు గుగులోతు రమేష్, బోయినపల్లి వీరబాబు, తెల్లాకుల శ్రీనివాసరావు, పిల్లలమర్రి అప్పారావు, మరీదు శ్రీను, యార్లగడ్డ కృష్ణయ్య, గుంపుల జయరాజు, ఉప్పర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన జర్నలిస్టు నాయకుడు, కాంగ్రెస్ నాయకుడు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని మోటాపురం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రావెళ్ల కృష్ణారావు కుమార్తె వివాహానికి ముందుగా ఏర్పాటు చేసిన ప్రధాన కార్యక్ర మంలో పాల్గొని నూతన వధువుకి అక్షింతలేసి ఆశీర్వదించిన పాలేరు నియోజకవర్గం జర్నలిస్ట్ నాయకుడు పెంటమళ్ళ కోటయ్య, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నూతనంగా జతప రచబడుతున్న వధూవరులను దేవుడు ఎప్పుడూ చల్లగా చూడాలని కోరారు. నూతన వధూవరులకు దేవుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ కలుగజేయాలని కోరుకున్నారు. నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన యుటిఎఫ్

**-జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వట్టికొండ శ్రీనివాసరావు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యు లు వట్టి కొండ శ్రీనివాసరావు సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనప్రసంగిస్తూ ఎంతో కాలంలో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే విద్యాశాఖలో పూర్తిగా విలీనం చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులు అందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తగినంత సమయం కూడా పట్టదని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినను నేటి వరకు పరిష్కరించ కపోవడం బాధాకరమని కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయుల వలె అన్ని సౌకర్యాలు కల్పించాలని , సిఆర్పి లకు కనీసం ట్రావెలింగ్ అలవెన్స్ కూడా ఇవ్వకుండా వెట్టి చాకిరీ విధానం వలె ప్రభుత్వం పని చేయించుకుంటుందని ధరల పెరుగుదల విపరీతంగా ఉన్న కారణంగా వీరందరి వేతనాలను తక్షణం సవరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులునల్లమోతు శ్రీనివాసరావు.పూర్వాధ్యక్షులు మన్నేపల్లి నరసింహారావు. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల కృషితో చెరువుకొమ్ము తండాలో సిసి రోడ్లు

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 22 రఘునాధపాలెం చెరువు కొమ్ము తండా గ్రామ పంచాయితీలో మంత్రి తుమ్మల సొరవతో సిమెంట్ రోడ్లకు మహర్దశ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బానోత్ జంపన్న మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 12 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు వేయడం జరుగుతుందని అభివృద్ధి ప్రదాత అభివృద్ధికి చిరునామా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో రఘునాధపాలెం మండలంలో గ్రామ పంచాయతీల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని రాబోయే రోజుల్లో మంత్రి తుమ్మల అండదండలతో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని భానోతు జంపన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

